GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 7 | సంచిక : 286 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 15.04.2025 | పేజీలు : 3

## వారి ఆనందానికి అవధులు లేవు
### మెకానిక్ షెడ్డులో సీఎం చంద్రబాబు

**టీ మీడియా ఏప్రిల్ 14, గుంటూరు:**
జిల్లా పొన్నెకల్లు పర్యటనలో సీఎం చంద్రబాబు ఓ దళిత కుటుంబానికి ఊహించని ఆనందం పంచారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో పర్యటించిన చంద్రబాబు అక్కడ ప్రవీణ్ అనే యువకుడి మెకానిక్ షెడ్ సందర్శించారు. యువకుడి ఇంటికి వెళ్లి అతని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రవీణ్ ద్వారా బైక్ మెకానిక్‌ల సమస్యలు తెలుసుకున్న సీఎం అతనికి భరోసా ఇచ్చారు. యువకుడికి మంచి శిక్షణ ఇచ్చి గ్యారేజ్ ఏర్పాటుకు ఆర్థిక సాయం చేసి ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.



ముఖ్యమంత్రి తమ ఇంటికి వస్తారని కలలో కూడా ఊహించలేదని ప్రవీణ్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామానికి వచ్చిన చంద్రబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పిచారు. అనంతరం గ్రామంలోని పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు.

## రైతులకు కానుకగా...
# వివాదాలు లేని భూములు







### భూ భారతి పోర్టల్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

- 69 లక్షల కుటుంబాలకు అంకితం
- మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు

**టి మీడియా, ఏప్రిల్ 14, హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పోరాటాలన్నీ భూమి చుట్టూ తిరిగాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జల్ జంగిల్ జమీన్ నినాదంతో కుమురంభీమ్ పోరాడితే భూమి కోసం, విముక్తి కోసం దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాటం చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా శిల్పకళావేదికలో ఆయన మాట్లాడారు. భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి భూస్వాముల నుంచి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం సేకరించిందని అన్నారు. సేకరించిన మిగులు భూములను ఇందిరాగాంధీ ప్రభుత్వం పేదలకు పంచిందని చెప్పారు.

**రెవెన్యూ సిబ్బందిని కేసీఆర్ అవమానించారు**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అధ్యయనం చేసి భూ చట్టాలను చేసిందని కానీ, గత పాలకులు ఉన్న పళంగా మంచి చట్టాన్ని రద్దు చేసి ధరణి తీసుకొచ్చారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని, అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాల రైతులకు అంకితం చేస్తున్నామని వెల్లడించారు. రెవెన్యూ సిబ్బందిని గత సీఎం కేసీఆర్ ఎన్నో రకాలుగా అవమానించారని, రెవెన్యూ సిబ్బంది అంటే ప్రజలను దోచుకునే వారిగా చిత్రీకరించారని ఆరోపించారు. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారని, గ్రామాల్లో రైతుల సమస్యలను పరిష్కరించే ఉద్యోగులను తొలగించారని విమర్శించారు.

**ప్రభుత్వం, అధికారులు వేర్వేరు కాదు**
కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, ధరణిని బంగాళాఖాతంలో వేస్తుందని ఆనాడే చెప్పామని రేవంత్ గుర్తు చేశారు. రైతుల సమస్యలకు భూభారతి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటున్నానని, రెవెన్యూ సిబ్బందిని దోషులుగా చూపే విధానానికి తాను పూర్తి వ్యతిరేకమని, వారిని ఈ ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని తెలిపారు. రైతుల హక్కులు కాపాడేందుకు అహర్నిశలు కృషి చేసిన రెవెన్యూ ఉద్యోగులు కూడా ఉన్నారని, ప్రభుత్వం, అధికారులు వేర్వేరు కాదని, రెవెన్యూ సిబ్బంది, రాష్ట్ర ప్రభుత్వం కలిసి నడిస్తేనే ఏదైనా విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి మనిషికి ఆధార్ వలే ప్రతి భూమికి భూధార్ తెస్తామని, ప్రతి భూమికి కచ్చితమైన సరిహద్దులతో రిజిస్ట్రేషన్ చేద్దామని తెలిపారు. వివాదాలు లేని భూములను రైతులకు కానుకగా ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. భూభారతిపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. భూమి కోసం, విముక్తి కోసం దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాటం చేశారని తెలిపారు.

## తెలంగాణలో అమల్లోకి...
# ఎస్సీ వర్గీకరణ

### 30 ఏళ్ల పోరాటానికి తెర

**టి మీడియా, ఏప్రిల్ 14, హైదరాబాద్ బ్యూరో:**
30 ఏళ్ల పోరాటానికి తెరపడి ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చిందని మంత్రివర్గ ఉపసంఘం ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. విద్యా, ఉద్యోగాల్లో తక్షణం ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలవుతాయని వెల్లడించారు. దీనికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్లు, జీవోలు జారీ చేసినట్లు తెలిపారు. తొలికాపీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కమిటీ అందించింది.సీఎంకు తొలి కాపీ : రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చింది. దాదాపు 30 ఏళ్ల పాటు వర్గీకరణ కోసం జరిగిన పోరాటానికి ప్రతిఫలంగా అమల్లోకి తీసుకొస్తూ సర్కారు ఉత్తర్వులు, నిబంధనలు జారీ చేసింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజును వర్గీకరణ అమలు తేదీగా పేర్కొంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఉత్తర్వుల తొలి కాపీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందించింది




**అందరి సూచనలతోనే వర్గీకరణ**
అనంతరం జరిగిన మీడియా సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడారు. ఎస్సీల్లోని 59 ఉపకులాలను ఏకసభ్య కమిషన్ సిఫార్సుల మేరకు అందరి సూచనలనూ పరిగణనలోకి తీసుకొని మూడు గ్రూపులుగా విభజించినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. దేశంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని మంత్రి చెప్పారు.ప్రిఫరెన్షియల్ విధానం : ఎస్సీ వర్గీకరణ అమల్లోకి రావడంతో ప్రభుత్వ ఉద్యోగాలను క్రమబద్ధంగా, సమాన పద్ధతిలో భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రిఫరెన్షియల్ విధానాన్ని అవలంభించనుంది. ఆగస్టుకు ముందు ఇచ్చిన నోటిఫికేషన్లకు వర్గీకరణ రిజర్వేషన్లు వర్తించవని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టంచేశారు. వర్గీకరణ కోసం ఆగస్టు నుంచి కొత్త నోటిఫికేషన్లు నిలిపివేసినట్లు మంత్రి చెప్పారు. త్వరలోనే కొత్త ఇవ్వనున్నామని వాటిలో ఎస్సీ వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లు అమలవుతాయని చెప్పారు.వర్గీకరణ వల్ల ఎస్సీల్లోని 26 ఉపకులాల్లో కేవలం లక్ష78వేల మందిపై మాత్రమే ప్రభావం చూపుతుందని మంత్రి దామోదర రాజనర్సింహా తెలిపారు. నెలాఖరు నాటికి సుమారు 55వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు రానున్నాయని స్పష్టం చేశారు.

## విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్

### ఉన్నత స్థాయి వారు పేదలను ఆదుకోవాలి ముఖ్యమంత్రి చంద్రబాబు

**టీ మీడియా ఏప్రిల్ 14, గుంటూరు :**
సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగిన ప్రతిఒక్కరూ తమ పరిధిలోని పేదలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రపంచంలోని చాలా దేశాల్లో తెలుగువారు ఉన్నారని వారంతా మార్గదర్శి- బంగారు కుటుంబం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చామని చెప్పారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నామని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా పొన్నెకల్లులో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.అంతకుముందు చంద్రబాబు పొన్నెకల్లు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం



లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు.విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. పొన్నెకల్లులో 369 పేద కుటుంబాలను గుర్తించామని వారికి అండగా నిలిచేందుకు కొందరు సంపన్నులు ముందుకు వచ్చారని పేర్కొన్నారు. పై డేటా సంస్థ వ్యవస్థాపకుడు ముప్పనేని కల్యాణ్ 100 కుటుంబాలు, టెక్స్‌టైల్స్ యజమాని సూర్యప్రకాశ్ 50 కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వద్ద అంగీకారం తెలిపారు.పొన్నెకల్లులోని ఎస్సీ కాలనీలో చంద్రబాబు వెళ్లిన దళిత కుటుంబంలోని మహిళకు ఉద్యోగం ఇచ్చేందుకు ముప్పనేని కల్యాణ్ ముందుకొచ్చారు. ఇదే స్ఫూర్తితో అన్ని ప్రాంతాల్లోని పారిశ్రామికవేత్తలు ముందుకురావాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ గ్రామంలో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవని 6 నెలల్లో వాటిని నిర్మిస్తామని చెప్పారు. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జగన్ ఐదేళ్ల పాలన, ఆయన అబద్ధపు ప్రచారాలను చంద్రబాబు దుయ్యబట్టారు.

**భయంకర రాజకీయాన్ని చూశా**
ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019-2024 మధ్య చూశానని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ఆక్షేపించారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో టీడీపీ తరపున 94శాతం అభ్యర్థులు గెలిచారన్నారు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న సర్కార్ తమదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## 108 కిలోమీటర్లకు
# రూ.2606 కోట్లు

మూడు ప్యాకేజీలుగా గ్రీన్‌ఫీల్డ్ రహదారి భూసేకరణ ప్రక్రియ పూర్తి కావడంతో మొదలైన పనులు



మిగతా 3లో..

# ఇందిరమ్మకు 3500 మందిని ఎంపిక

### కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం
### భూభారతి పై అవగాహన కు హాజరు కావాలని సూచన

**టి మీడియా, ఏప్రిల్ 14, హైదరాబాద్ బ్యూరో:**
: భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, తాగు నీటి సరఫరా అంశాల్లో నిర్లక్ష్యం సహించబోమని సీఎం రేవంత్ కలెక్టర్లను వివరించారు. ఎక్కడా లోపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమావేశం ముగిసింది. భూ భారతి చట్టంపై కలెక్టర్లకు పూర్తి అవగాహన ఉండాలని, జిల్లాలోని ప్రతీ మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాల్సిందేనని స్పష్టం చేశారు. చట్టంపై ప్రజలకు సరళంగా వివరించాలని, ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తరువాతే తుది లబ్ధిదారుల జాబితా ప్రకటించాలని ఆదేశించారు.

తాగునీటి సరఫరా విషయంలో జిల్లాల్లో వేసవి యాక్షన్ ప్లాన్?ను అమలు చేయాలని, నీటి లభ్యత ఆధారంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించండని అన్నారు. ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదని, ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుంటూ తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు.గిగ్ వర్కర్ల భద్రతపై



సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష : తెలంగాణ రాష్ట్రంలో గిగ్ వర్కర్ల భద్రత కోసం చట్టం తయారు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కార్మిక శాఖ సిద్ధం చేసిన బిల్లు ముసాయిదాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులు, యూనియన్ నేతలతో చర్చించారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్ల బిల్లు ముసాయిదాను ఆన్‌లైన్‌లో పెట్టి ప్రజల నుంచి అభిప్రాయాలు, అభ్యంతరాలు, సూచనలు స్వీకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గిగ్ వర్కర్ల భద్రతపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ నెల 25 నాటికి తుది ముసాయిదా సిద్ధం చేసి వచ్చే నెల 1 న కార్మిక దినోత్సవ చట్టం అమల్లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేయాలని కార్మిక శాఖకు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యంతో పాటు కంపెనీలు, అగ్రిగేటర్లకు మధ్య సమన్వయం, సుహృద్భావం ఉండేలా కొత్త చట్టం ఉండాలని ముఖ్యమంత్రి తెలిపారు. ముసాయిదాకు ఆయన పలు మార్పులు చేర్పులు సూచించారు.రాష్ట్రంలో ఫుడ్ డెలివరీ, ట్రాన్స్ పోర్ట్, ప్యాకేజ్ డెలివరీల్లో సుమారు 4 లక్షల మంది గిగ్ వర్కర్లు ఉన్నారని, గిగ్ వర్కర్లు, ప్లాట్ ఫామ్ వర్కర్ల భద్రతకు చట్టం తెస్తామని ఎన్నికలకు ముందే హామీ ఇచ్చినట్లు సీఎం గుర్తు చేశారు. దేశంలోనే మొదటి సారిగా గిగ్? వర్కర్లకు ప్రమాద బీమాను అమలు చేశామని చెప్పారు. గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాద బీమాను అందించేలా 2023 డిసెంబర్ 30న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఏన్నారు. కొత్తగా అమలు చేసే చట్టం కూడా దేశానికి

మిగతా 3లో..

# కారు డోర్లు లాక్

- ఊపిరాడక ఇద్దరు చిన్నారుల మృతి



**టి మీడియా, ఏప్రిల్ 14, చేవెళ్ల :**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దామరగిద్దలో విషాదం చోటు చేసుకుంది. కారు డోర్లు లాక్ అవడంతో అందులో ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులు ఊపిరాడక మృతి చెందారు. చేవెళ్ల మండలం పామన గ్రామానికి చెందిన వెంకటేష్ జ్యోతి దంపతుల కూతురు తన్మయ శ్రీ (5), షాబాద్ మండలం సీతారాంపూర్ గ్రామానికి చెందిన మహేందర్ ఉమారాణి దంపతుల కూతురు అభినయశ్రీ (4) మరణించడంతో వారి కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఈ నెల 30న తమ మేనమామ పెళ్లి ఉండడంతో అమ్మమ్మ గారి ఇంటికి వచ్చిన పిల్లలు ఆడుకుంటుండగా ఈ దుర్ఘటన జరిగింది.

**అప్పటికే మృతి :**
ఆ చిన్నారులు ఆడుకోవడానికి ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న కారులోకి వెళ్లారు. అయితే, కారు డోర్లు లాక్ పడటం, అది ఎవరూ గమనించకపోవడంతో ఊపిరాడక చిన్నారులు ప్రాణాలు విడిచారు. చిన్నారులు ఎంతసేపటికీ కనిపించకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వారి కోసం చుట్టుపక్కల వెతికారు. చివరకు కారులో అపస్మారక స్థితిలో ఉన్న పిల్లలను చూసి వెంటనే సమీప ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

**గ్రామంలో విషాదఛాయలు**
చిన్నారులు మృతి చెందారనే విషయం తెలిసి తల్లిదండ్రులు బోరున విలపించడంతో అక్కడున్న వారందరూ కంటతడి పెట్టుకున్నారు. ఈ ఘటనతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. దీనిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కారు డోర్లు ఎలా లాక్ అయ్యాయి? ఇతరత్రా కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 14, వనపర్తి బ్యూరో :**
భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం స్థానిక అంబేద్కర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.సి.సి.బి. చైర్మన్ మామిళ్ళ పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, ఇతర సంఘ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకోవాలని, బడుగు బలహీన వర్గాల పేద పిల్లలు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత శిఖరాలను అందుకోవడమే అంబేద్కర్ ఆశయ సాధన అని గుర్తు చేశారు. అనంతరం కుల సంఘం నాయకులను శాలువాలతో సత్కరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.సి.సి.బి చైర్మన్ మామిళ్ళ పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంధం గట్టయ్య, ఉపాధ్యక్షుడు భోజరాజు, ఈ.డి. ఎస్సీ కార్పొరేషన్ అధికారి మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్, కుల సంఘాల నాయకులు గంధం నాగరాజు, కిరణ్ కుమార్, బోయ వెంకటేష్, రాజారాం, కేశవులు, మహేష్, అక్కమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## దళితవాడలో ఎమ్మెల్యే సహపంక్తి భోజనం

**టీ మీడియా, ఏప్రిల్ 14, వనపర్తి బ్యూరో :**
దళితవాడలో సన్న బియ్యం భోజనం చేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి. నిరుపేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిరుపేదల కడుపు నింపుతోందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు సోమవారం వనపర్తి పట్టణంలోని దళితవాడలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త గంధం చిన్ననాగన్న ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్కరు ఇబ్బందులకు గురికాకూడదని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో పాటు, ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అనిత అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దళితవాడలోని పలువురి కార్యకర్తల ఇండ్లను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు స్ఫూర్తి దాయకం అంబేద్కర్ జీవితం

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




**టీ మీడియా, ఏప్రిల్ 14, వనపర్తి బ్యూరో :**
జిల్లా పోలీసు కార్యాలయంలో డా బి ఆర్, అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించిన ఎస్పీ. భావి తరాలకు డా" అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి యావత్ ప్రపంచానికి బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుంబిగించి దేశాభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, శిక్షణ ఎస్సైలు, వేణుగోపాల్, నరేష్, హిమబిందు, దివ్య,

## ఘనంగా జయంతి వేడుకలు

**టీ మీడియా, ఏప్రిల్ 14, వనపర్తి బ్యూరో :**



భారత స్వతంత్ర సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బడుగు బలహీన వర్గాల, వికాసానికి పాడుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, నాయకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, వనపర్తి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కోట్ల రవి, రాగి వేణు, బాబా, కోళ్ల వెంకటేష్, జనంపేట నాగరాజు, పెంటన్న యాదవ్, నారాయణ, నాయకులు అబ్దుల్లా, దసరాజుల భాస్కర్, గడ్డం వినోద్, రాగి అక్షయ్, ఆవుల చంద్రశేఖర్, నాగార్జున, గంధం లక్ష్మయ్య,చరణ్, అసిఫ్, రవి, శివ, విజయ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ

**టీ మీడియా, ఏప్రిల్ 14, వనపర్తి బ్యూరో :**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి జి టి శ్యామ్ పాల్గొన్నారు. వనపర్తి జిల్లా అధ్యక్షులు సి విశ్వం బాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను, రాజ్యాంగ పరిరక్షణకు, పేద వర్గాల సమస్యలపై వారి హక్కుల కోసమే ఈ సంస్థ అన్నివేళలా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గద్వాల ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్ల శైలెన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు

**టీ మీడియా, ఏప్రిల్ 14,వనపర్తి బ్యూరో :**



భారత రాజ్యాంగ నిర్మాత ఆర్థిక ప్రముఖ భారతీయ న్యాయవాది భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎంపిటిసి గోవర్ధన్, వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్, పీ యాదగిరి, ఆంజనేయులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా విస్తృతంగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ (1891%-%1956) ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త, ఆర్థికవేత్త మరియు అణగారిన వర్గాల హక్కుల పోరాట యోధుడు. దళిత కుటుంబంలో జన్మించిన ఆయన తీవ్రమైన కుల వివక్షను ఎదుర్కొన్నప్పటికీ విద్యను అభ్యసించడానికి అపారమైన అడ్డంకులను అధిగమించి, కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుండి డిగ్రీలను సంపాదించారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, వేణు, గజ్జి ఉత్తన్న, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

## డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**టీ మీడియా ఏప్రిల్ 14, ఎండపల్లి:**



భారత రత్న అంబేద్కర్ జయంతి వేడుకలు ఎండపల్లి మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ దొంత రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఐ మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు అనిర్వచనీయమైనవి కొనియాడారు. బడుగు బలహీన వర్గాల వారికి ఎన్నో సదుపాయాలను రాజ్యాంగంలో సమకూర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలొ ఆఫిస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి అంబేద్కర్

**టీ మీడియా, ఏప్రిల్14, బ్యూరో :**



పట్టణ కేంద్రంలో పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి అఫ్రోజ్. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ ఉప అధ్యక్షుడు జకీర్, ఎంఐఎం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు జయరాజ్, జాయింట్ సెక్రటరీ మస్తాన్, అమేర్, ఎంఐఎం నాయకులు హాజీ, ఇర్ఫాన్,సమీర్, మొహమ్మద్,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు పండాలి

- టిఎస్ యుటిఎఫ్

**టీ మీడియా, ఏప్రిల్ 14, వనపర్తి బ్యూరో :**



భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు పండాలని, ఆయన ఆశయాలను గునంగా పనిచేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. రవి ప్రసాద్ గౌడ్,డి. కృష్ణయ్య పిలుపునిచ్చారు. సోమవారం అంబేద్కర్ 1 34వ జయంతిని టీఎస్ యుటిఎఫ్ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమానత్వం కోసం, ఆత్మగౌరవం కోసం,కుల నిర్మూలన కోసం పాటుపడ్డారని వారున్నారు. పతిష్టమైన భారత రాజ్యాంగం రూపొందించడంలో బాబాసాహెబ్ అంబేద్కర్ అగ్రగన్యుడని ,ఆయన ఆశయాలను సిద్ధాంతాలను ఉనికిపుచ్చుకున్నప్పుడే నిజమైన నివాళులని వారు అన్నారు. కార్యక్రమంలో నాయకులు బి వెంకటేష్, బక్కన్న, జి కృష్ణ, యం.కృష్ణయ్య, నిరంజన్ గౌడ్, సూరయ్య, అయోధ్య రాముడు, గోపాల్ ,గంగన్న, డి రాము, భాస్కర్ , చిన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యంగా నిర్మాత జయంతి వేడుకలు

**టీ మీడియా ఏప్రిల్ 14, ఎండపల్లి:**



ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆల్క వినోద్ ఆధ్వర్యంలో డా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి స్వీట్ లు పంచి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆల్క వినోద్ మాట్లాడుతూ..జ్ఞానం మానవ జీవితానికి పునాది అని చాటి చెప్పిన భారతదేశ రాజ్యాంగ నిర్మాత సమసమాజ స్వాప్నికుడు బడుగు బలహీన వర్గాలు అనగారిన అనగదొక్కబడుతున్న వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అసమానతలను రూపుమాపడానికి
ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు ఆల్క వినోద్ కుమార్,ప్రధాన కార్యదర్శులు మామిడాల శ్రీకాంత్ కుమార్, సీనియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ రెడ్డి,రౌతు రాజేష్ మరియు ఏ జి పి ఇమ్మడి శ్రీనివాస్, న్యాయవాదులు బందెల రమేష్ బత్తిని ఇంద్రకరణ్,జాజాల రమేష్,కస్తూరి శరత్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.



## అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘన నివాళులు

- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్

**టీ మీడియా, ఏప్రిల్ 14, వనపర్తి బ్యూరో :**
అంబేద్కర్ చౌక్లో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్న అఖిలపక్ష ఐక్యవేదిక. ఆయన విగ్రహానికి పూలమాల వేసిన అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ మా అఖిలపక్ష ఐక్యవేదిక వారోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కూడా రావడం మా అదృష్టమని ఈ 135వ జయంతిని ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని, అంబేద్కర్ అంటే ఈ దేశ భవిష్యత్తు అని , ఆయన వేసిన బాటలో ఈరోజు రాజ్యాంగం నడుస్తుందని, దాని ప్రకారం ప్రజలు ఈరోజు స్వేచ్ఛగా బతుకుతున్నారని, ప్రశ్నించే అధికారం కూడా వచ్చిందని, శతాబ్దం తర్వాత కూడా ఆయనను ఒక వర్గానికి నాయకుడుగా పరిగణిస్తున్న వారు అజ్ఞానులని, అలా పరిగణించే వారిని సంగం నుండి వెలివేసి ఒక ద్వీపంలో పెట్టాలని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, బిసి జిల్లా నాయకులు గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, డీఎస్పీ పట్టణ అధ్యక్షుడు గంధం భరత్, మిద్దె నగేష్, శివకుమార్, శ్రీధర్ గౌడ్, పుట్టపాక బాలు, పాషా, కురుమూర్తి, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక వ్యత్యాసం లేకుండా ఒకటిగా ఉండాలి

**టీ మీడియ ,ఏప్రిల్ 14 ,మక్తల్ :**



అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి. ఈ దేశానికి భవిష్యత్తులో ఏమి కావాలి ,ఎటువంటి బాటలో నడవాలి అని బీద , బడుగు బలహీన వర్గాలు,తాడిత పీడిత ప్రజలందరూ కూడా ఆర్థిక వ్యత్యాసం లేకుండా సమసమాజంలో అందరూ ఒక్కటిగా బతకడానికి ఏమి కావాలని ఒక దూర దృష్టి తో ఆలోచన చేసి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారత దేశ ఔన్నత్యాన్ని పెంచిన మన డా “ %దీ=% అంబేద్కర్ గారు మన దేశంలో పుట్టడం మన అందరికి ఆదర్శనీయుల కావడం మన అందరి పూర్వ జన్మ సుకృతం అని అన్నారు. ఇంతటి గొప్ప మహనీయుడిని స్మరించుకుంటూ వారి 134వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వల్లనే చిన్న రాష్ట్రల ఏర్పాటు

- బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో నివాళులు

**టీ మీడియా, ఏప్రిల్ 14, వనపర్తి బ్యూరో :**



డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యములో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పట్టణ పార్టీ అధ్యక్షుడు పలుస.రమేష్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే హరిజన, గిరిజన మైనార్టీ,బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కిందని,రాజ్యాంగంలో వారు పొందుపరచిన చిన్న రాష్ట్రల ఏర్పాటు వల్ల అభివృద్ధి సాధ్యం అన్న వారి ఆలోచనకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని నివాళులు అర్పించారు.

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎంపీ.. ఎమ్మెల్యే

**టీ మీడియా, ఏప్రిల్ 14, చిన్నచింతకుంట :**



దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలం బండ్రవల్లి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యఅతిథి మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి డికె అరుణమ్మ, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తో కలిసి పాల్గొన్న దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో డీకే అరుణమ్మ, జి మధుసూదన్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి ని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ పెద్దలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

**టీ మీడియా, ఏప్రిల్ 14, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో 24 వ వార్డు బండారు నగర్ ప్రాథమిక పాఠశాలలో న్యూ మాక్స్ కుంపు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరపడం జరిగినాయి. మాస్టర్ సి రాము, సీనియర్ బ్లాక్ బెల్ట్ అభి. రిషి. గ్రౌండ్ బెల్ట్ రిషి పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తేజ,కరాటి మాస్టర్ రాము, గజ్రాల తిరుమలేష్, వజ్రాల రమేష్, జీజస్, శీను పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

**టీ మీడియా ,ఏప్రిల్ 14 ,మంథని:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ 134 జయంతి వేడుకలను సోమవారం ముత్తారం మండలంలో అడివి శ్రీరాంపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమ%శీ%లో జెడ్పిటిసి చొప్పరి సదానందం దొడ్ల బాలాజీ పారనంది ధనలక్ష్మి మాజీ సర్పంచ్ తుటి రఫీ బొల్లేని బుచ్చం రావు అలాడి యాదగిరి రావు గాదం శీను కోళ్ల విజయ్ మద్దెల రాజయ్య మాజీ సర్పంచ్ శంకర్ చోప్పరి సంపత్. సుదాటి సంపత్ రావు నూనెటి క్రిష్ణ పారనంది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళాలు తదితరులు పాల్గొన్నారు

# మద్యం కుంభకోణంలో సిట్ సోదాలు

- కసిరెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు

**టీ మీడియా ఏప్రిల్ 14, హైదరాబాద్:**

వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరపున అన్నీ తానై వ్యవహరించారనే అభియోగాలు ఎదుర్కొంటున్న కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (రాజ్ కసిరెడ్డి)కి చెందిన ఇళ్లు, కార్యాలయాల్లో సిట్ బృందం సోదాలు చేస్తోంది. హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు.కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఇప్పటివరకు మూడుసార్లు నోటీసులు ఇచ్చినా ఆయన బేఖాతరు చేశారు. విచారణకు రాకుండా పరారయ్యారు. మద్యం కేసులో విచారణకు హాజరుకావాలంటూ మార్చి 28, 29వ తేదీల్లో వరుసగా రెండు సార్లు సిట్ నోటీసులు ఇచ్చినా ఆయన పట్టించుకోలేదు. ఈ కేసులో తనకు ఏ ప్రాతిపదికన నోటీసులిచ్చారో చెప్పాలంటూ సిట్ నోటీసుల్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. వాటిలో తాము జోక్యం చేసుకోబోమని కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు విచారణకు హాజరయ్యేందుకు రాజ్ కసిరెడ్డికి తగినంత సమయమిస్తూ ఏప్రిల్ 9న విచారణకు రావాలంటూ ఏప్రిల్ 5న సిట్ అధికారులు మూడోసారి నోటీసులు ఇచ్చారు.ఈ సారి కూడా ఆయన విచారణకు రాలేదు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసేసి పరారైపోయారు. ఈ నేపథ్యంలోనే సిట్ అధికారుల బృందం హైదరాబాద్‌లోని కసిరెడ్డికి చెందిన ఇళ్లు,



కార్యాలయాల్లో సోదాలు చేస్తోంది. దర్యాప్తులో భాగంగా రాజ్ కసిరెడ్డిని విచారిస్తే స్కామ్‌కు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి ఎక్సైజ్ శాఖలోని పోలీసుల ప్రమేయంపైనా సిట్ దర్యాప్తు చేస్తోంది.

### జూబ్లీహిల్స్‌లో ప్రత్యేకంగా కార్యాలయం

2019 ఎన్నికలకు ముందు జగన్‌తో కలసి పనిచేసిన రాజ్ కసిరెడ్డి వైఎస్సార్సీపీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఐటీ సలహాదారుగా నియమితులయ్యారు. ఆ పదవిలో ఉంటూనే తెరవెనుక మద్యం కుంభకోణంలో ప్రధాన పాత్ర పోషించారు. అప్పట్లో ప్రభుత్వమే నిర్వహించిన మద్యం షాపులకు 'జే బ్రాండ్ల మద్యం' సరఫరాలో ఈయన ఆదేశాలు కీలకంగా పనిచేశాయి. కమీషన్లు చెల్లించిన కంపెనీల నుంచి ప్రతి నెలా 60 కోట్లకు తగ్గకుండా వసూలు చేసి దాదాపు రూ.3000 కోట్ల వరకూ తాడేపల్లి ప్యాలెస్ పెద్దలకు రాజ్ కసిరెడ్డి చేర్చినట్లు సిట్ ఆధారాలు సేకరించినట్లు సమాచారం. లంచాల నెట్‌వర్క్‌ను రూపొందించడంతో పాటు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పేరున్న ఓ నాయకుడితో కలసి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ప్రత్యేకంగా కార్యాలయమే ఏర్పాటు చేసి దందా నిర్వహించినట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ఏ మద్యం కంపెనీ నుంచి ఎంత సరుకు కొనుగోలు చేయాలో ఏ రోజు, ఏ బ్రాండ్లు ఎంత మేరకు విక్రయించాలో రాజ్ కసిరెడ్డే నిర్ణయించేవారని సమాచారం.

# స్కార్పియో బీభత్సం

- ముగ్గురు మృతి

**టీ మీడియా ఏప్రిల్ 14,ఒంటిమిట్ట :**



కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఎదురుగా వస్తున్న రెండు వాహనాలను స్కార్పియో వాహనం వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. స్కార్పియో వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందగా మరో పోలీసు వాహనంలో ఉన్న కానిస్టేబుల్, మరో డ్రైవర్?కు తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతి వైపు నుంచి వస్తున్న స్కార్పియో వాహనం అత్యంత వేగంగా నడింపల్లి వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును, పోలీసు రక్షక వాహనాన్ని వేగంగా ఢీకొట్టింది.అక్కడికక్కడే ముగ్గురు మృతి : ఈ తాకిడికి స్కార్పియో వాహనం టాప్ మొత్తం లేచిపోయి పక్కకు పడింది. ఆ సీట్లలో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. వారి మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా మారిపోయాయి. ప్రమాదంలో పోలీసు వాహనం పక్కనే ఉన్న మరో చెట్టుకు ఢీకొనడంతో అందులో ఉన్న కానిస్టేబుల్ రఘునాథరెడ్డి, డ్రైవరు గాయపడ్డారు. గాయపడిన వారిని 108 వాహనంలో కడప రిమ్స్?కు తరలించారు. స్కార్పియో వాహనంలో మృతి చెందిన ముగ్గురు వ్యక్తులు నంద్యాల జిల్లా కేంద్రమైన హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మూడు మృతదేహాలను పోస్టుమార్టం కోసం కడప రిమ్స్?కు తరలించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.మరోవైపు నెల్లూరుజిల్లా రాపూరులో రోడ్డు ప్రమాదం ఘటనలో ఇద్దరు మృతి చెందారు. రాపూరులోని తిక్కన పార్కు వద్ద బైక్‌ను కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతులు సరస్వతి (40), సురేష్ (30)గా గుర్తించారు.



## అంబేద్కర్ జయంతి వేడుకలు

**టీ మీడియా, ఏప్రిల్ 14, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలో 24 వ వార్డు బండారు నగర్ ప్రాథమిక పాఠశాలలో న్యూ మాక్స్ కుంపు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరపడం జరిగినాయి. మాస్టర్ సి రాము, సీనియర్ బ్లాక్ బెల్ట్ అభి. రిషి. గ్రౌండ్ బెల్ట్ రిషి పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో తేజ,కరాటి మాషా రాము, గద్రాల తిరుమలేష్, వద్రాల రమేష్, జీజస్, శీను పాల్గొన్నారు.



## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన నాయకులు

**టీ మీడియా 14 ఆత్మకూరు:**

భారత జాతి నిర్మాత, భారతరత్న, భారతదేశ మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆత్మకూర్ అమరచింత మండలాలలో వివిధ గ్రామాలలో వాడవాడన ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ అమరచింత మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,సీనియర్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, బిజెపి ముఖ్య నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, దండోరా సంఘం నాయకులు, బుడగ జంగం సంఘం నాయకులు, మాల మహానాడు నాయకులు, బాబు జగ్జీవన్ రామ్ సంఘం నాయకులు, హిందూ కుల సంఘ నాయకులు ముస్లిం కుల సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది.



## బీరప్ప స్వామికి పూజలు చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా ఏప్రిల్ 14 మక్తల్ :**

మక్తల్ నియోజకవర్గం కర్ని గ్రామంలో బీరప్ప బండారు మహోత్సవంలో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా వాకిటి శ్రీహరి. తొమ్మిది సంవత్సరాల కు ఒకసారి నిర్వహించే కుర్వ కులస్తుల అరాధ్య దైవం బీరప్ప బండారు సందర్భంగా బీరప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులపైన బండరును వేసిన ఎమ్మెల్యే. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కుర్వ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి నివాళి

**టీ మీడియా ఏప్రిల్ 14,రైల్వే కోడూరు:**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, 134వ జయంతిని అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో, పోలీస్ స్టేషన్ వద్ద ఉండే, అంబేద్కర్ విగ్రహానికి, సిఐటియు ఆధ్వర్యంలో, పూలమాల వేసి, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రపంచ గర్వించదగ్గ విజ్ఞాని మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి అన్నారు .దేశ స్వాతంత్రం అనంతరం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా తీర్చిదిద్దిన గొప్ప నాయకుడని భారతావనికి రాజ్యాంగాన్ని అందించిన మార్గదర్శకుడు అని అన్నారు.అంబేద్కర్ తాను కుల వివక్షతకు, అంటరానితనానికి, గురయినారన్నారు, దానికి వ్యతిరేకంగా, చెరువులోమంచినీళ్లు, తీసుకోవడానికి, ప్రతిఘటన ఉద్యమం, నడిపారన్నారు.తర్వాత కాలంలో, ఒక సిపిఎం మాత్రమే, రాజకీయంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఏర్పాటు చేసి రాజకీయంగా, దళితుల ఆత్మగౌరవం కోసం, కుల వివక్షత అంటరానితనానికి వ్యతిరేకంగా, ప్రతిఘటన ఉద్యమాలు చేసిందని, జస్టిస్ పున్నయ్య కమిషన్ పోరాడు సాధించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ అధ్యక్షులు, సి పుల్లయ్య, ఉపాధ్యక్షులు, లింగాల యానాదయ్య, సహాయ కార్యదర్శి, నగిరిపాటి ఆనంద్, ముత్యాల శ్రీనివాసులు, కోశాధికారి, కర్రతోటి హరి నారాయణ, సుభాన్ , బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, బండారు రాజశేఖర్, పులి రాముడు, ఏపీఎండిసి, నాయకులు తిప్పన ప్రసాద్,త్రివేణి నాయకులు, శ్రీనివాసులు రెడ్డి, రసూల్, వ్యవసాయ కార్మిక సంఘం, నాయకులు, బొజ్జ శివయ్య, గిరిజన సంఘం, నాయకులు, రమణయ్య, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమ ఎజెండాగా పాలన

- మంత్రి డి.శ్రీధర్ బాబు

**టీ మీడియా, ఏప్రిల్ 14, మంథని:**



రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు సోమవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మంథని లో పలు గ్రామాలకు రొడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మంథని పట్టణం పరిసర ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించామని అన్నారు. ఎక్లాస్ పూర్ నుంచి ఖమ్మం పల్లి రహదారి పునరుద్ధరణ పనులను 11 కోట్ల 90 లక్షలతో, ఖమ్మం పల్లి నుంచి ఓడేడు వరకు 15 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 30 కోట్లతో, మంథని నుంచి ఓడెడు వరకు 19 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 60 కోట్లతో చేపట్టడం జరిగిందని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం, సులభంగా వాహన మూమెంట్ ఉండేలా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

పగుళ్ల గుట్టలో దేవాలయ దర్శనానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారని, వారికి సౌకర్యంగా ఉండే విధంగా 2 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులు, విద్యుత్ లైన్ పనులు పూర్తి చేసుకున్నామని మంత్రి తెలిపారు. నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా రోడ్డు నిర్మాణ పనులు జరగాలని, దీనిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఒకసారి రోడ్డు వేస్తే 15 సంవత్సరాల వరకు ఎటువంటి సమస్య రావద్దని మంత్రి సూచించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మన రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి కాపాడాలని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని తమ పార్టీ, ప్రభుత్వం విధానంగా పని చేస్తుందని అన్నారు. సమగ్ర వర్గాల అభివృద్ధి ధ్యేయంగా, అందర్నీ కలిపి ముందుకు తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశం తమ ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. మంథని పట్టణంలో కోటి రూపాయలు ఖర్చు చేస్తూ అన్ని హంగులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని, వీటిలో ఒక చిన్న గ్రంథాలయం స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటావని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించామని, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, సన్న బియ్యం సరఫరా. వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, 15 రోజులలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడతామని మంత్రి తెలిపారు. సోమన్ పల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాలు కట్టింగ్ తో ఇబ్బందులు పడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి సన్న రకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేలవానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు. అనంతరం మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పూలమాలలువేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, సంబంధిత ఆర్ అండ్ బి ఎస్. ఇ. కిషన్ రావు,ఈ ఈ భావ్ సింగ్ , ఆర్డీవో సురేష్, ప్రజా



## అంబేద్కర్ జయంతి వేడుకలు

**టీ మీడియా ఏప్రిల్ 14, ఖమ్మం**

మహాత్మా గాంధీ పార్కు నందు గల డే కేర్ సెంటర్ నందు, సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షులు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ గారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి ఉత్సవాన్ని పూలమాలవేసి ప్రారంభించినారు. తదుపరి కోశాధికారి కొత్త సత్యనారాయణ రెడ్డి వేదిక పైకి పలువురును ఆహ్వానించినారు. అధ్యక్షులవారు అంబేద్కర్ గారి జీవిత విషయాలను వివరించారు. అంబేద్కర్ గారు తన జీవితంలో సమాజంలోని అసమానత్వాన్ని, దాని చేదును దిగ మింగిన విషయాలను వివరించినారు. 1942న వైస్రాయి గారి కార్యనిర్వాహక వర్గంలో అంబేద్కర్ గారికి స్థానం పొందడంలో తొలి అస్పృశ్యుడు అంబేద్కర్. 1946లో రాజ్యాంగ పరిషత్ తొలి సమావేశంలో అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు. 1948 సంవత్సరంలో రాజ్యాంగ ముసాయిదా ప్రతిని అంబేద్కర్ చర్చ కోసం సమర్పించారు. 1950లో భారత దేశ తొలి న్యాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1956 లో అంబేద్కర్ గారి బౌద్ధ మత ఆచారాలతో అంతిమ సంస్కారాలను నిర్వహించారు. 1990లో భారత అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రధానం చేయడం జరిగినది. అదేవిధంగా ప్రధాన కార్యదర్శి సాదినేని జనార్ధన్ రావు,రాఘవయ్య,గజేంద్ర నాగేశ్వరరావు అంబేద్కర్ గారి జీవితంలో జరిగిన ఇతర విషయంలో గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కేదాస్ నరసయ్య, శ్రీహరి, రాయల వెంకటేశ్వర్లు, రామడుగు రవీందర్రావు, జే ఉపేందర్ రెడ్డి, జిల్లా వెంకటేశ్వర్లు, సుబ్బయ్య,జగన్మోహన్రావు, సుధాకర్ రావు, కుటుంబరావు, అనాసి రాధాకృష్ణ మరియు ఇతర సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం గావించినారు.





## అంబేద్కర్‌కి చిన్నారుల నివాళి

**టీ మీడియా ఏప్రిల్ 14 ముదిగొండ**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని మండలంలో వెంకటాపురం గ్రామంలో శ్రీకాంత్-మానస దంపతుల ఇంట్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమానికి చిన్నారులు హాజరై అంబ్కేదర్‌కి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నివాళి అర్పించి, మాట్లాడారు. అంబేద్కర్ అందరి వాడు అని, సమానత్వం కోసం, ఆత్మగౌరవం కోసం, కుల నిర్మూలన కోసం పాటుపడ్డారన్నారు. పతిష్టమైన భారత రాజ్యాంగం రూపొందించడంలో బాబాసాహెబ్ అంబేద్కర్ అగ్రగన్యుడని, ఆయన ఆశయాలను సిద్ధాంతాలను ఉనికిపుచ్చుకున్నప్పుడే నిజమైన నివాళులని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# 108 కిలోమీటర్లకు రూ.2606 కోట్లు

### మూడు ప్యాకేజీలుగా గ్రీన్‌ఫీల్డ్ రహదారి

### భూసేకరణ ప్రక్రియ పూర్తి కావడంతో మొదలైన పనులు

**టి మీడియా, ఏప్రిల్ 14 ,మంథని :**

మంచిర్యాల జిల్లా వరంగల్ వరకు నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి భూ సేకరణ ప్రక్రియ పూర్తయింది. దీంతో మంథని మండలంలో పనులు జోరందుకున్నాయి. రూ.2,606 కోట్ల అంచనాతో చేపట్టే జాతీయ రహదారి పనులకు 2021 ఆగస్టులో ప్రభుత్వం భూ సేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేసింది. కొద్ది రోజుల క్రితం సేకరణ దాదాపు పూర్తి కావడంతో ప్రభుత్వం ఆ భూములను జాతీయ రహదారి అథారిటీకి అప్పగించింది.మొత్తం 108 కి.మీ దూరం నిర్మించే జాతీయ రహదారి పనులను మూడు ప్యాకేజీల కింద విభజించారు. 1వ ప్యాకేజీలో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రసూల్‌పల్లి నుంచి మంథని మండలం పుట్టపాక వరకు 31 కి.మీ దూరానికి రూ.873లో 2వ ప్యాకేజీ కింద పుట్టపాక నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంగిడిపల్లి వరకు 38 కిలోమీటర్ల దూరానికి రూ.881 కోట్లు, 3వ ప్యాకేజీ కింద భూపాలపల్లి జిల్లా పంగిడిపల్లి నుంచి హనుమకొండ జిల్లా ఊరగొండ వరకు 39 కి.మీ దూరానికి రూ.851 కోట్లు కేటాయించారు.

### పరిహారం చెల్లింపులో జాప్యం

డివిజన్‌లో మొత్తం 204.46 హెక్టార్ల భూమిని సేకరించారు. ఇప్పటివరకు 164.49 హెక్టార్లకు పరిహారం చెల్లించగా, వివిధ కారణాలతో 19.73 హెక్టార్లు చెల్లింపులు జరగాల్సి ఉంది. 1,519 మంది నిర్వాసితుల్లో 1,303 మందికి రూ.47.13 కోట్ల పరిహారం అందించారు. మరో 216 మందికి రూ.8.51 కోట్లు చెల్లించాలి. సాగులో ఉన్నవారి పేరిట రికార్డులో లేకపోవడం, సాదాబైనామాలు ఉండటం, వివాదాలు, కోర్టు కేసులతో పరిహారం చెల్లింపులో జాప్యం చోటుచేసుకుంటుంది.

### కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో

చెల్లింపులో అన్యాయం జరిగిందంటూ రైతులు ఆర్బిట్రేషన్ కింద కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో పరిహారం మొత్తాన్ని పెంచారు. రూ.51.17 కోట్లు మంజూరు కాగా ఇప్పటివరకు రూ.46.12 కోట్లు చెల్లించగా ఇంకా రూ.5.04 కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉంది. రికార్డులు సరిగ్గా లేని వారికి పరిహారం చెల్లించలేకపోతున్నామని ఆర్డీవో సురేశ్ తెలిపారు. రోడ్డు నిర్మాణంలో మంథని డివిజన్ పరిధిలో మంథని, రామగిరి, ముత్తారం మండలాల్లోని 16 గ్రామాల్లో 505 ఎకరాల వ్యవసాయ భూములు, ఇతర కట్టడాలు పోతున్నాయి. వీటి కోసం 2021 ఆగస్టులో భూ సేకరణ చేపట్టగా మూడేళ్ల అనంతరం నిర్వాసితులకు పరిహారం చెల్లించారు. సేకరించిన భూములను జాతీయ రహదారి అథారిటీకి ప్రభుత్వం అప్పగించింది.

### రెండేళ్లలో పూర్తి

45 మీటర్ల వెడల్పుతో నాలుగు వరుసలుగా రహదారిని నిర్మించనున్నారు. ప్యాకేజీ-1లో జైపూర్ మండలం నర్సింగాపూర్, చెట్టుపల్లి, నాగారంలలో ఫ్లైఓవర్లు, పోతారం వద్ద గోదావరిపై వంతెన, పుట్టపాకలో జంక్షన్, ఓడేడ్ వద్ద మానేరుపై వంతెన, డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నారు. రెండేళ్లలో జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని గుత్తేదారు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

# ఇందిరమ్మకు 3500 మందిని ఎంపిక

తెలంగాణ మార్గదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.

**ప్రజావాణి కార్యక్రమంపై సీఎం సమీక్ష**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్?లో వారంలో రెండు రోజులు కొనసాగుతున్న ప్రజావాణిలో ప్రజలు ఇప్పటివరకు సమర్పించిన అర్జీలు, వాటిలో ఎన్ని పరిష్కారమయ్యాయి. అర్జీల పరిష్కారానికి అధికారులు అనుసరిస్తున్న విధానాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వివిధ విభాగాలకు ప్రజావాణిలో ప్రత్యేక డెస్క్?లు ఏర్పాటు చేశామని, గల్ఫ్ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అర్జీదారులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అత్యవసరమైన అర్జీలుంటే అక్కడికక్కడే పరిష్కరిస్తామని చెప్పారు.ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు మరింత పారదర్శకమైన, సమర్థవంతమైన విధానాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజాభవన్?లో జరిగే ప్రజావాణి డ్యాష్ బోర్డుతో అనుసంధానం చేయాలని చెప్పారు. అర్జీల వివరాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల సమాచారాన్ని ఆన్ లైన్?లో పారదర్శకంగా అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, వాటి అమలు పురోగతి పారదర్శకంగా అందరూ తెలుసుకునేందుకు వీలుగా ఉండేలా ఈ పోర్టల్ రూపొందించాలని సూచించారు. ప్రజల వ్యక్తిగత భద్రతకు ఇబ్బంది లేకుండా అమల్లో ఉన్న చట్టాల ప్రకారం ఏయే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, వేటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలనేది ముందుగా సమీక్షించుకోవాలన్నారు. అధికారుల స్థాయిలో కమిటీ వేసి అందుకు సంబంధించిన మార్గదర్శకాలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.